క్లుప్తంగా

నేడు ఆడికృత్తిక మహోత్సవం

మదనపల్లె సిటీ: స్థానిక బెంగళూరు రోడ్డులోని శ్రీ యోగభోగేశ్వరస్వామి ఆలయంలోని శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆడికృత్తిక మహోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ తెలిపారు. ఉదయం స్వామికి అభిషేకం, పూజలు జరుగుతాయన్నారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సం జరుగుతుందన్నారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

అమ్మవారికి పంచామృతాభిషేకం



పంచామృతాభిషేకం చేస్తున్న అర్చకులు

పెద్దతిప్పసముద్రం: శ్రావణమాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా స్థానిక శివాలయం సేవకులు సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి పంచామృతాభిషేకం, లలితసహస్రనామ కుంకుమార్చన కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

19 నుంచి కుంభాభిషేకం



ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు

కలికిరి: కలికిరి గ్రామ దేవత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణం చేపట్టి పుష్కరకాలం అయిన సందర్భంగా ఈ నెల 19, 20, 21 తేదీల్లో మూడు రోజుల పాటు ఆలయ ఆవరణలో పుష్కర కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్‌కుమార్ రెడ్డి తెలిపారు. 19న మంగళవారం గంగపూజ, గోపూజ, గణపతిపూజ, మహా సంకల్పం, వాస్తుహోమం, 20న ఉదయం సూర్యారాధన, కలశస్థాపన, అమ్మవారికి పంచామృతాభిషేకం, చండీ పారాయణం, హోమాది కార్యక్రమాలు, సాయంత్రం దీక్షాహోమం, అష్టావధాన సేవ, 21న అమ్మవారికి అభిషేకం, కళాహోమం, పూర్ణాహుతి, మంగళహారతి కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ధర్మకర్త కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మదనపల్లె సిటీ: స్థానిక దేవళంవీధిలోని శ్రీ ప్రసన్న వేంకటరమణస్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల కోసం ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ ఈఓ రమణ తెలిపారు. ఈనెల 26వతేదీలోపు పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా దేవాదాయశాఖ అధికారి కార్యాలయం, రాయచోటికి పంపాలని కోరారు. మిగిలిన వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

వాటర్‌ప్లాంట్ వితరణ



వాటర్‌ప్లాంట్ వితరణ చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్ఆర్ఐ దండుశేఖర్‌రెడ్డి

మదనపల్లె రూరల్ : 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎన్ఆర్ఐ దండుశేఖర్‌రెడ్డి సొసైటీ కాలనీలోని ప్రభుత్వ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌కు వాటర్ ప్యూరిఫయర్ ప్లాంట్‌ను వితరణ చేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎన్ఆర్ఐ దండు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండాకు వందన సమర్పణ అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల పూర్వవిద్యార్థిగా సేవ చేయాలనే సంకల్పంతో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు వాటర్‌ప్లాంట్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం జి.శీనప్ప, రిటైర్డ్ హెచ్ఎం పీఎస్. సుధాకరబాబు, స్కూల్‌కమిటీ చైర్మన్ రెడ్డి శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు సీఎం. వేణుగోపాల్, డి. కుమార్, జి. నీలకంఠారెడ్డి, పీడీ లత తదితరులు పాల్గొన్నారు.

కోటలో పర్యాటకుల సందడి



సందర్శకులతో కిటకిటలాడుతున్న గుర్రంకొండ కోట

గుర్రంకొండ: చారిత్రాత్మక గుర్రంకొండకోటలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటకుల సందడి నెలకొంది. శుక్రవారం ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు, విద్యార్థులు కోట వద్దకు చేరుకొన్నారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు కోటలో ఉల్లాసంగా గడిపి కోటలోని విశేషాలను తిలకించారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు తమ పిల్లల్ని బస్సుల ద్వారా గుర్రంకొండ కోటకు తీసుకొచ్చి ఇక్కడి ప్రాచీన కట్టడాలు గురించి వారికి తెలియజేశారు.

మురిసిన మువ్వన్నెల జెండా

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- ఊరువాడా రెపరెపలాడిన జాతీయజెండా



వాల్మీకిపురం: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల



తంబళ్లపల్లె: దేశనాయకుల వేషధారణలో చిన్నారులు

బి.కొత్తకోట: 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం బి.కొత్తకోట మండలంలో ఘనంగా నిర్వహించారు. ఊరూరా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. వీధులు, రహదారులు త్రివర్ణ శోభితంగా మారాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ లక్ష్మీనరసమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీఓ కృష్ణవేణి, జెడ్పీటీసీ రామచంద్ర, ఎంఈవో రెడ్డిశేఖర్, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ బావాజాన్, కమిషనర్ జీవీ.పల్లవి, సీఐ గోపాల్ రెడ్డి, ఏఓ చంద్రశేఖర్, మెడికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్ తమ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

తంబళ్లపల్లె: మండలంలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి జడ్జి కీర్తన జాతీయజెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ నవీన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అనుసూయమ్మ, సీహెచ్‌సీ ప్రభుత్వ ఆస్పత్రిలో మెడికల్ ఆఫీసర్ తేజస్వి, పోలీసుస్టేషన్‌లో ఎస్.ఐఉమమహేశ్వరరెడ్డి, ఎంఆర్‌సీలో ఎంఈఓ త్యాగరాజు జెండాను ఎగురవేశారు. అలాగే సాయి విద్యామందిర్‌లో హెచ్ఎం షాజిదా జాతీయ జెండాను ఎగురవేశారు.

పెద్దమండ్యం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తేజస్వి, పీహెచ్‌సీలో డాక్టర్ రవివర్మ, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ ఉస్మాన్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ రామూర్తినాయక్, వెలిగల్లు పశువైద్యకేంద్రంలో డాక్టర్ చరిత, మోడల్ పాఠశాలలో చైర్మన్ గడ్డం అమరనాథ్, ప్రిన్సిపాల్ రామాంజులునాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు.పెద్దమండ్యం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ సోదనపల్లె బాషా, బండమీదపల్లె గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ మొలక బయ్యారెడ్డి స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కేవీపల్లె : 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. కేవీపల్లె తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నరేంద్రకుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చిన్నరెడ్డెప్ప, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుధాకర్, గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసగుప్తా తోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీలో విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

పీలేరులో..

పీలేరు : 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పీలేరులో ఘనంగా జరుపుకున్నారు. పీలేరు కోర్టు ఆవరణలో 11వ అదనపు జిల్లా జడ్జి ఎ. మహేష్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శివశంకర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివకుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ వై.వి. రమణరావు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, ఆర్టీసీ డిపోలో డీఎం బి. నిర్మల జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా

కలికిరి: 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా శుక్రవారం రెపరెపలాడింది. కలికిరి సమీపంలోని సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ కేంద్రాలలో కమాండెంట్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిపై ప్రసంగించారు. సైనిక పాఠశాలలో అఫిసియేటింగ్ ప్రిన్సిపాల్ వింగ్ కమాండర్ సంజీవ్ శర్మ జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు హరికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్, పోలీస్ స్టేషన్‌లో సీఐ అనిల్‌కుమార్, ప్రభుత్వాసుపత్రి ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు, రైల్వే స్టేషన్ ఆవరణలో ఎస్ఎంఆర్ జీవీ సుబ్బారావు జాతీయ జెండా ఎగురవేశారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే

కలికిరి(వాల్మీకిపురం): 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వాల్మీకిపురం మండల పరిధిలో వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి గురు అరవింద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పామిలేటి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చంద్రశేఖర్, రైల్వే స్టేషన్, గ్రామ సచివాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టారు.

మదనపల్లె రూరల్ : 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు వెలుగుచంద్ర, వైస్ ఎంపీపీ డిష్‌రమణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌వలీ, ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మదనపల్లె మండలం సీటీఎం క్రాస్‌రోడ్డు గ్రామసచివాలయ ఆవరణలో సర్పంచ్ బండపల్లె ఈశ్వరమ్మ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. స్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు బండపల్లె అక్కులప్ప పాల్గొన్నారు. కురవంక పంచాయతీ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణలో సర్పంచ్ పసుపులేటి చలపతి, వార్డు మెంబర్లతో కలిసి జెండా ఎగురవేశారు.

ములకలచెరువు మండలంలో..

ములకలచెరువు: ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీసుస్టేషన్, గ్రామాల్లోని పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ హరినారాయణ, ఎస్ఐ నరసింహుడు, వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లె : మండలపరిధిలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తపస్విని, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నరసింహులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిప్పేస్వామి, వెటర్నరీ కార్యాలయంలో డాక్టర్ సురేష్, పీహెచ్‌సీ కార్యాలయంలో డాక్టర్ ప్రత్యూష, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ కేఎస్ఎన్ మూర్తి, కస్తూర్బా విద్యాలయంలో ప్రత్యేకాధికారిణి మునివెంకటమ్మ, జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ శ్రీధర్ జెండా ఎగురవేశారు. డీటీ సిరాజుద్దీన్, ఎంపీడీఓ రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, ఎంఈఓ పద్మావతి, ఏపీఓ రమేష్ పాల్గొన్నారు.

రామసముద్రం: మండలంలో శుక్రవారం ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీడీవో గఫూర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అజారుద్దీన్, ఎమ్మార్సీ లో ఎంఈఓ లు హేమలత, ఆంజనేయులు, ఉపాధి హామీలో ఏపీవో మాధవి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో జాఫర్ జాతీయ జెండా ఎగరవేశారు.

రెపరెపలాడిన జాతీయ జెండా

పెద్దతిప్పసముద్రం: మండలంలో శుక్రవారం జాతీయ జెండా రెపరెపలాడింది. 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తుమ్మరకుంటకు చెందిన యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు అనిల్, తగాది శ్రీనివాసులు సహకారంతో రెడ్డిబాషా, చిన్నిలు టి.సదుం హైస్కూల్ విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేసినట్లు అధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు.

స్వతంత్య్ర ఫలాలు అందరికీ చేరాలి

కురబలకోట: స్వాతంత్య్ర ఫలాలు అందరికీ చేరాలని అంగళ్లలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి అన్నారు. శుక్రవారం జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం మరింత బలోపేతం అయ్యేలా పయనించాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వం విద్యా సంస్థలలో అధినేత ఎం. ప్రభాకర్‌రెడ్డి ప్రసంగించారు. వివిధ చోట్ల జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ భూదేవి, ఎంపీటీసీ ఆనందరెడ్డి, తహసీల్దార్ ధనుంజయులు, ఎంపీడీఓ గంగయ్య, ఎంఈఓ ద్వారకనాథ్, సర్పంచులు పోరెడ్డి విశ్వారెడ్డి, సుక్కా సుజాత మనోహర్, నులక మనోహర్‌రెడ్డి, నాగరత్న ఈశ్వర్, సోమిరెడ్డి, మదార్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ మండలంలో..

గుర్రంకొండ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీప్రసన్న, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రఘురామ్ ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవోలు సురేంద్రబాబు, సుబ్రహ్మణ్యం జాతీయజెండాలను శుక్రవారం ఎగురవేశారు. జెడ్పీటీసీ సథ్రీన్‌ముక్తియార్, సింగిల్ విండో చైర్మన్ ఎంఎల్ఎస్ మూర్తిరావ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, మాజీ ఎంపీపీ నక్కా చంద్రశేఖర్, సర్పంచ్‌లు రౌనఖ్‌భాషా, మంగళాంబ, లలిత, ఆనంద, జగన్మోహన్, హౌస్‌ఫెడ్ కార్యదర్శి గయాజ్, సిమెంట్ మురాషా, గణేష్, రమేష్,మునీర్ పాల్గొన్నారు.

కలకడ :79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. కలకడ పోలీస్‌స్టేషన్‌లో సీఐ లక్ష్మన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి, మండలఉపాధ్యక్షురాలు జల్లా క్రిష్ణకుమారి జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరిబాయ్, రైతు సహకార బ్యాంక్ ఎదుట చైర్మన్ వెంకటరమణనాయుడు, కోన సచివాలయంలో సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, గంగాపురంలో సర్పంచ్ శివాల రామచంద్ర, ముడియంవారిపల్లె సర్పంచ్ శాంతమ్మ, నడిమిచెర్లలో సర్పంచ్ నల్లమ్మ జెండాలు ఎగురవేశారు.

ఎస్ఐకి అవార్డు

కలకడ ఎస్ఐ రామాంజనేయులుకు ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందించారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్‌రావు, జిల్లా కలెక్టర్ శ్రీధర్‌చామకూరి చేతులమీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు.



బి.కొత్తకోటలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ బావాజాన్



కలికిరి: జాతీయ జెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ సంజయ్ కుమార్



పెద్దమండ్యం: ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ పూర్ణచంద్రిక



ములకలచెరువు పోలీస్ స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది



నిమ్మనపల్లె : జాతీయజెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ తపస్విని, సిబ్బంది



కలకడ: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీదేవి, జల్లా క్రిష్ణకుమారి



కురబలకోట: మాట్లాడుతున్న చాన్స్‌లర్ విజయభాస్కర్ చౌదరి



పెద్దతిప్పసముద్రం: విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న దాతలు



పీలేరు కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి ఎ. మహేష్



కేవీపల్లె : గ్యారంపల్లె ఏపీఆర్‌జేసీలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



తంబళ్లపల్లె: జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఇన్‌చార్జి జడ్జి కీర్తన



మదనపల్లె: దేశనాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ రెడ్డెమ్మ



రామసముద్రం: జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీపీ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ



గుర్రంకొండ: జాతీయజెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సీతమ్మ, జెడ్పీటీసీ సథ్రీన్ ముక్తియార్



కలకడ: మంత్రి, ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న కలకడ ఎస్ఐ రామాంజనేయులు



కలికిరి: జిల్లా కలెక్టరు, ఎస్పీ, మంత్రి చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంటున్న సైనిక్ స్కూల్ విద్యార్థులు

అందరి భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి



జాతీయపతాకానికి గౌరవ వందనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్

మదనపల్లె: పేదలందరికి స్వాతంత్య్ర ఫలాలు అందినప్పుడే పేదరికం నిర్మూలన సాధ్యం అవుతుందని, ఇందుకు ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం కావాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి కోరారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఆమె జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన కార్యాలయ ఉద్యోగులు, డివిజన్ పరిధిలోని ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న పథకాలు అర్హులకు చేర్చడం ద్వారా వారి పేదరికం దూరం చేసేందుకు కృషి జరగాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.

● స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చైర్‌పర్సన్ వరపన మనూజ, కమిషనర్ ప్రమీల, మేనేజర్ మనోహర్, ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద సమన్వయకర్త నిసార్ అహ్మద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. పేదరిక నిర్మూలన కోసం రూ.2.65 లక్షల కోట్లను ఖర్చుచేసిన ఘనత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వీఎస్.రెడ్డి, ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరు రఫీ, బీరంగి రేవతి, మేడికుర్తి సుధాకర్, మజ్జిగ కేశవ, శారదరెడ్డి, మిట్టి మల్లికార్జున, కొత్తపల్లె మహేష్, మాధవ, సాంబ, యూనిస్ పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని 11–12 వార్డు సచివాలయంలో వైస్‌చైర్మన్ జింకా చలపతి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర పోరాటం, జాతినేతల గురించి ఆయన ప్రసంగించారు. వార్డు సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్, నాగరాజు, ఆజాం, అంజి, చంద్ర పాల్గొన్నారు.

వైఎస్ జగన్ జనాదరణతో చంద్రబాబుకు హై బీపీ

కురబలకోట: వైఎస్ జగన్ పర్యటనలలో ఎక్కడికి వెళ్లినా విపరీతమైన జనం వస్తుండడంతో సీఎం చంద్రబాబుకు హై బీపీ వస్తోందని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చమత్కరించారు. శుక్రవారం ఆయన మండలంలోని దాదంవారిపల్లె ఎంపీటీసీ డీఆర్ నిర్మల,వైఎస్సార్‌సీపీ మండల నాయకులు డీఆర్ విశ్వేశ్వరరెడ్డి దంపతుల నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ఎక్కడికెళ్లినా జనం తండోపతండాలుగా తరలి వస్తున్నారన్నారు. జగన్‌కు జనాదరణ మామూలుగా లేదన్నారు. సీఎంగా చంద్రబాబుకు లేని జనాదరణ మాజీ సీఎం జగన్‌కు లభిస్తుండడంతో బాబు గుండెల్లో గుబులు పట్టుకుందన్నారు. ఎలాగైనా జగన్ క్రేజీని తగ్గించాలని చంద్రబాబు అసహనానికి గురవుతూ కుతంత్రాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం జగన్నినాదం మారుమోగుతోందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని గతంలో ఎవ్వరూ చేయని విధంగా అభివృద్ధి చేశానన్నారు. తన హయాంలో మంజూరైన వివిధ అభివృద్ధి పనులను కూడా కూటమి నాయకులు నిలుపుకోలేక చేతులెత్తేయడం విచారకరంగా ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిని సన్మానిస్తున్న డీఆర్ విశ్వేశ్వరరెడ్డి దంపతులు

వధూవరులకు ఆశీర్వాదం

తంబళ్లపల్లె: మండలంలోని పల్లెగుట్టపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివారెడ్డి కుమార్తె వివాహం, కోసువారిపల్లె ఆర్టీసీ వేణుగోపాల్‌రెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమాలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, నాయకులు కిషోర్‌రెడ్డి, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ రమణారెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

కలికిరి: మండలంలోని మేడికుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మానవత సంస్థ కలికిరి శాఖ చైర్మన్ రత్నశేఖర్ రెడ్డి ప్రోత్సాహక బహుమతిగా నగదు అందచేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థులలో పది ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండవ బహుమతి రూ.3వేలు, మూడవ బహుమతి రూ.2వేలు అందచేసి అభినందించారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయులు సయ్యద్‌సాహెబ్ కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి ఇద్దరు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందచేశారు. సర్పంచ్ నాగవేణి, ఎంపీటీసీ సభ్యుడు అల్లాబక్షు, డాక్టర్ ఏవీ రమణ, సి.రెడ్డెప్పరెడ్డి, అనీల్‌కుమార్, ఉస్మాన్ అలీ, దిలావర్‌ఖాన్, ఆదినారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.